# ఇశ్రాయేలీయులందరు రక్షింపబడుదురు

**పాఠ్యోద్దేశం:** దేవునియొక్క నిజమైన ఇశ్రాయేలీయులను గుర్తించి, ఆ మీదట ప్రస్తుత యెరూష లేము మరియు భౌతికమైన ఇశ్రాయేలు దేవుని రాజ్యమునకు ఎట్లు సంబంధింతురో చూపుట.

## ఉపోద్ఘాతము

అబ్రాహామునకు దేవుడనుగ్రహించిన భూభాగమును, యూదులని పిలువబడు యొకజాతి, తమ సొత్తుగా పొందియుండుట మన దినముయందే సంభవించియున్నది. ప్రపంచమందంతట నుండి వెళ్ళుచున్న యాత్రికులతో యెరూషలేము మరల విర జిల్లుచున్న పట్టణమగుచున్నది. దీనియందు యూదా ప్రజలు అధికముగా గర్వించ గలుగుచున్నారు. పాలస్తీనాను నేడు ఆక్రమించి యుండిన యీ ప్రజలు, ఒకవేళ తమ యొక్క వంశావళిని యాకోబుయొక్క పన్నిద్దరు కుమారుల వరకు తీసుకొని వెళ్ళగలిగినయెడల, మనముందరి పాఠములలో చదువుకొనియుండిన ప్రజలనుండి కలిగిన జనాంగమును మనము కలిగియుందుము. మెస్సీయసిలువ వేయబడునట్లు పురిగొల్పిన ప్రజలయొక్క సంతానమే వీరు. యేసును చంపిన ప్రజలు వారు కారు, యేసు మరణము కొరకు మనము వారిని బాధ్యులుగా చేయలేము.

నేటి యూదులలో మోషే ధర్మశాస్త్రము మరియు లేవీ యాజకత్వము అనువాటి విషయము లలో నిష్ఠగల నాయకులు లేరనునది విశదమే. దేవాలయము తిరిగి కట్టబడలేదు. జాతీయస్థాయిలో జంతుబలి బహిరంగముగా ఆచరింపబడుట లేదు. "శరీరసంబంధులైన ఇశ్రాయేలీయులు" తమ పాపముల కొరకైన బల్యర్పణ లేకుండనట్లు ఇది చేయుచున్నది. పాపపరిహారార్థబలి లేకుండా ఏ మతమైనను మనుగడ సాగించగలదా? ఈ కాలమందు ఇశ్రాయేలు దేశమందు నివశించుచున్న యూదులు **దౌర్భాగ్య స్థితిలో**నున్నట్లు అగుపించుచున్నది. పాత నిబంధనలోనున్న దేవుని బోధల కొరకు మాత్రమే వారు ఆసక్తిగలవారైన యెడల, వారు దేవాలయమును తిరిగి కట్టవలసిన అవసరము గలవారై యున్నారు. అయితే, దీనికి ముందు సొలొమోను కట్టించిన దేవాలయముండిన అదే ప్రదేశములో నిర్మింపబడిన మహమ్మదీయుల పవిత్ర మసీదును వారు తొలగింపవలసినవారై యున్నారు. లేవీ యాజకత్వము పునఃస్థాపితము కావలసియుండెను, మరియు మోషే ధర్మశాస్త్రము మరియొకమారు అమలు జరుపబడవలసి యుండును. అయితే, తాను లేవీ వంశపువాడనని నేటి యూదుడెవడైనను నిరూపించుకొనగలడా? వారు నూతన నిబంధన కొరకు ఆసక్తి కలిగియున్నప్పుడు వారి డోలాయమాన స్థితి తొలగింపబడుతుంది (2 కొరింథీ. 3:5,6; హెబ్రీ. 8:7-13).

ఇశ్రాయేలు ప్రజలు మరియు ప్రపంచమంతటనున్న యూదులు మెస్సీయ కొరకు తప్పక కనిపెట్టవలసినవారైయున్నారు. అయితే, అది **ఆయన రెండవ రాకడ కొరకైనదై** యుండవలెనే తప్ప మొదటి రాకడ కొరకు కారాదు (హెబ్రీ. 9:27,28).

యేసును సిలువ వేయుమని కేకలువేసిన యూదులలో కొందరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందియుండిరని తెలిసికొనుట మనకానందమే. వారు క్రైస్తవులైరి (అపొ. కార్య. 2:38,47). యూదులలో ఎక్కువమంది క్రీస్తునందు విశ్వాసముంచలేదు, తత్ఫలితముగా వారును మరియు వారి సంతానమును "రాబోవు వాని" కొరకు ఇంకనూ **కని పెట్టుచునే** వున్నారు. నాల్గవ పాఠములోనున్న మన పరిశీలన పట్టికను వారు జాగ్రత్తగా చదువవలసి యున్నారు. ఆ మీదట పాలస్తీనాలో, మొదటి శతాబ్దములోని మొదటి అర్ధభాగములో సంభవించిన చారిత్రాత్మ కమైన సంఘటనలతో వారికి గల సంబంధమును ఆలోచింపవలసి యున్నది. ఈ విషయములను గూర్చి వారు ఇంకనూ ఎరుగగలరు. యేలయనగా వాటిని దేవుడు "ఒక మూలను" జరిగింపలేదు.

కాలాంతము మరియు యేసుక్రీస్తు రెండవ రాకడ అనువాటికి యెరూషలేములో ఇశ్రాయేలు ప్రభుత్వ స్థాపనము సూచనయని కొందరు మతస్థులు చెప్పుచున్నారు. పాలస్తీనా మరియు ప్రస్తుత యెరూషలేము విషయములో యూదులు ఎందుకంత ఆసక్తి కలిగియున్నారో మనము గ్రహించ గలము. అయినప్పటికినీ, యూదులెంత ఆసక్తి కనుబరుచుచున్నారో, అంతే ఆసక్తిని కనుబరచు మరియొక సమూహమున్నది. వారెవరనగా, **వెయ్యేళ్ళ పరిపాలన** పరమైన మతశాఖీయ క్రైస్తవ ఉద్యమము (pre-millenum denominational Christian Movement)గా గుర్తింపబడిన ఒక మతసంబంధమైన సమూహము. యేసుక్రీస్తు భూమి మీదికి తిరిగివచ్చి భౌతికమైన ఇశ్రా యేలీయులతో మరియొకమారు తన రాజ్యమును స్థాపించుననియు, దేవుని రాజ్యములో ఇశ్రా యేలీయులు ముఖ్య పాత్ర వహింతురనియు, వారు నమ్ముచున్నారు. ప్రకటన 20వ అధ్యాయము నకు వారిచ్చు వ్యాఖ్యానమును ఆధారము చేసికొని దేవుని రాజ్యము వెయ్యేండ్లు ఉండునని వారు నమ్ముచున్నారు. యేసు రెండవ రాకడకు క్రిందికు లెక్కించుటకు గుర్తుగా వారు ఇశ్రాయేలు ప్రభుత్వము యెరూషలేములో స్థాపింపబడాలని ఎదురు చూస్తున్నారు. "ఇశ్రాయేలు సంబంధు లందరును ఇశ్రాయే లీయులు కారు" (రోమా 9:6). అని పౌలు చెప్పిన మాటలను వారు అర్థం చేసు కొనవలసిన అవసరం ఉంది.

"దేహ సంబంధులైన ఇశ్రాయేలీయులు" మరియు ప్రస్తుత యెరూషలేముకు దేవుని నిత్య రాజ్యముతో కలిగియున్న సంబంధమును గూర్చిన బైబిలు ఉపదేశములను ఈ పాఠములో చూపగోరెదము.

## పాఠము

యెరూషలేము మరియు ఇశ్రాయేలు ప్రజల ద్విముఖ ఉద్దేశముతో గలతీయ సంఘములకు అపొస్తలుడైన పౌలు ఒక ఉపమానాన్ని తెలియజేశాడు. ఈ ఉపమానములో పౌలు అబ్రాహామునకు సంబంధించిన ఇద్దరు తల్లులు, ఇద్దరు కుమారులు నిజ వృత్తాంతమును ఉపయోగించాడు. వారు వరుసగా ఇస్సాకు, ఇష్మాయేలు మరియు వారి తల్లులైన శారా, మరియు హాగరు ఉపమానములో ఈ స్త్రీలు దేవునికి మరియు ప్రజలకు మధ్య రెండు వేరు వేరు నిబంధనలకు గురుతగా ఉన్నారు. దయచేసి గలతీ. 4:21-31 చదవండి. ఈ దృష్టాంతములో **హాగరు, దేహ సంబంధులైన ఇశ్రాయేలీయులతో దేవుడు** చేసిన నిబంధనను సూచించుచున్నది. సీనాయి కొండమీద దేవునిచే నియమింపబడిన, భౌతికమైన యెరూషలేమునకు తరలింపబడినందున, మోషే ధర్మశాస్త్రము మరియు దేహసంబంధులైన ఇశ్రా యేలీయులు మొదలుగునవన్నియు ఆ పట్టణమునకు సంబంధింపచేయబడెను. ఈ దృష్టాంతములో అవి హాగరుచే సూచించబడెను. మరియు ఆమె ప్రస్తుత భౌతిక యెరూషలేమునకు దీటయి (corresponds)యున్నది. మోషే ధర్మశాస్త్ర విషయములో వారు దాసత్వములో నున్నారు. ప్రభువు సంఘము స్థాపించబడిన అనేక సంవత్సరముల తరువాత మొదటి దశాబ్దములో పౌలు ప్రకటించిన ఆ సమయ మందలి యదార్థము ఈనాటికినీ మనకు వర్తించును. అలాగే అవి ఎప్పటికినీ వర్తించును. క్రైస్తవులెప్పుడైనను ధర్మ శాస్త్రమునకును, దేహ సంబంధులైన ఇశ్రాయేలీయుల యొద్దకును, తిరిగి వెళ్ళినప్పుడు తమ యొక్క స్వాతంత్ర్యమును వారు కోల్పోవుదురు (గలతీ. 5:4).

పౌలు చెప్పిన దృష్టాంతములో **శారా అబ్రాహాము ద్వారా దేవుడు చేసిన నిబంధనలను సూచించును**. అవి విశ్వాస నియమమును ఆధారము చేసుకొని అనుగ్ర హింపబడినదే తప్ప, పాత నిబంధనవలె క్రియ న్యాయమును బట్టి కాదు (గలతీ. 2:16). ఈ నిబంధన క్రీస్తు ద్వారా మరియు పరలోక సంబంధమైన యెరూషలేము నుండియు వచ్చినది. బాప్తిస్మమందు క్రీస్తును ధరించుకొనియుండినందున, పౌలు పత్రికను అందుకొనిన ఈ గలతీయ క్రైస్తవులు అబ్రాహాము యొక్క నిజమైన కుమారులై యున్నారు ఎందుకంటే వారు బాప్తిస్మమునందు క్రీస్తును ధరించుకొనియున్నారు (గలతీ 3:29). గలతీయులు ఏ స్థానమందు నిలిచియుండిరో సరిగ్గా అదే స్థానమందు పౌలు మరియు అన్ని కాలములలోనూ నూతనముగా జన్మించిన క్రైస్తవులందరును నిలుతురు (రోమా 11:1-5; అపొ. కార్య. 22:16). మోషే ధర్మశాస్త్రము నుండియు, శరీర సంబంధులైన ఇశ్రాయేలీయుల నుండియు మరియు ప్రస్తుత యెరూషలేము నుండియు మనము విడుదల పొందితిమి.

క్రైస్తవులు **వాగ్దాన సంబంధులైన కుమారులై** యున్నారు కావున, ఇస్సాకు స్థానములో మనమును నిలిచియుందుము. “దేవుని సంకల్పము క్రియల మూలముగా కాక, పిలుచువాని మూలముగానే నిలుకడగా ఉండునిమిత్తము” (రోమా. 9:10-12). దేవునితో ఇస్సాకు యొక్క సంబంధము మోషే ధర్మ శాస్త్రమును బట్టిగానీ, భౌతిక యెరూషలేమును బట్టిగానీ ఆధారపడియుండలేదని ఈ క్రింది లేఖనమును అధ్యయనము చేయుట ద్వారా మనము గ్రహించగలము.

> *అయితే దేవుని మాట తప్పిపోయినట్టు కాదు ఇశ్రాయేలు సంబంధులందరునూ ఇశ్రాయేలీయులు కారు. అబ్రాహాము సంతానమైనంత మాత్రముచేత అందరును పిల్లలుకారుగాని ఇస్సాకు వల్లనైనది నీ సంతానము అనబడును, అనగా శరీర సంబంధులైన పిల్లలు దేవుని పిల్లలు కారు గానీ వాగ్దాన సంబంధులైన పిల్లలు సంతానమని యెంచబడుదురు.* రోమా. 9:6-8

పౌలు బంధువులగు “శరీర సంబంధులైన ఇశ్రాయేలీయుల”ను “వాగ్దాన సంబంధ కుమారులై”న ఇశ్రాయేలీయులనుండి విభేధీకరించుట మనకెంతో ముఖ్యము (రోమా 9:3-8). దేవుడు ముందు ఎరిగిన తన ప్రజలే, “**వాగ్దాన రూపకమైన ఇశ్రాయే లీయులు**” (రోమా 11:2). “ఇశ్రాయేలు సంబంధులందరూ ఇశ్రాయేలీయులు కారు” అని నిజముగా చెప్పవచ్చును (రోమా. 9:6). “దేవుడు తన ప్రజలను విసర్జించెనా?” యని పౌలు అడుగుచున్నాడు (రోమా 11:1). దేవుడు, తన ప్రజలను విసర్జింపలేదు. ఏలయనగా, “అప్పటి కాలమందు సయితము కృపయొక్క ఏర్పాటు చొప్పున శేషము మిగిలియున్నది” (రోమా 11:5). శేషమైయున్న ఈ ప్రజలెవరు? వారే, “**హృదయ సంబంధమైన సున్నతి**” పొందినవారు వారే, “అంతరంగమందు యూదులైన వారు” (రోమా 2:26-29). వారే, “క్రైస్తవులమైన మనము.” మనమే దేవుని యొక్క నిజమైన ఇశ్రాయేలీయులము (గలతీ 6:16). సీనాయి కొండనుండి గాక, పరలోకము నుండి వచ్చిన నిబంధనను శారా సూచించునందున, క్రైస్తవులమైన మనము భౌతికమైన యెరూషలేమునకు గాక పైనుండి వచ్చిన యెరూషలేమునకు చెందిన వారమై యున్నాము. దేహసంబంధులైన పౌలు సహోదరులు శరీర సంబంధులైన ఇశ్రాయే లీయులైయుండిరి. వారిలో కొందరు రక్షింపబడగలరని అతడు నిరీక్షించెను (రోమా 11:14).

పౌలు దృష్టాంతములోని హాగరుకు సంబంధించిన వారికి ప్రత్యేక వాగ్దానములు మరియు వినాయింపులను దేవుని వాక్యము చేయబోదు. క్రైస్తవులు ప్రస్తుత భౌతిక యెరూషలేమును చూడక పరలోక సంబంధమైన యెరూషలేమును మాత్రమే చూడ వలసియున్నది. యోహాను ప్రకటన ప్రకారమ పరలోకసంబంధమైనదియు, ఆత్మ సంబంధమైనదియునైన యెరూషలేము దేవుని నివాసస్థలమైయుండి తన భర్త కొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె అలంకరింపబడు చున్నది.

*మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధ పట్టణము తన భర్త కొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తె వలె సిద్ధపడి పరలోకము వద్దనున్న దేవుని యొద్దనుండి దిగివచ్చుట చూచితిని. ప్రకటన 21:2*

"**దేహ సంబంధులైన** ఇశ్రాయేలీయులు" మరియు మానవుని కొరకైన దేవుని భవిష్యత్ ప్రణాళికలకు మధ్యగల సంబంధమును సవివరముగా వెదుకగోరిన మనము మనయెదుట కొన్ని వాస్తవముల నుంచుకొనుట సహాయకరమగును. మొదటిగా అబ్రాహాముకీయబడిన దేవుని వాగ్దానములు నెరవేరియుండెను. అవి దేవునిచే ఘనపరచబడుచున్నవి. అనేక జనములకు తండ్రి యగుదువనియు, నీ సంతానము ద్వారా భూలోక వంశములన్నియు ఆశీర్వదింపబడు ననియు దేవుడు అబ్రాహామునకు వాగ్దానములు చేసెను (రోమా 4:13-17; అపొ. కార్య. 3:19-26). శరీరమును బట్టి అబ్రాహాము యొక్క సంతానమైన క్రీస్తు ద్వారా ఈ వాగ్దానములన్నియును నెరవేరినవి (గలతీ. 3:15-18). భూమి మీద దేవుని ప్రజలైన క్రీస్తు సంఘము **అబ్రాహాము యొక్క కుమారులై** యున్నారని జ్ఞాపకము చేసికొందము. బాప్తిస్మమందు మనము క్రీస్తును ధరించుకొని నందున ఇది సంభవమాయెను (గలతీ. 3:26). అబ్రాహామునకు దేవుడు తాను చేసిన వాగ్దానములోని మిగిలిన అన్నింటిని ఇప్పుడెట్లు ఘనపరుచుచున్నాడో అపొస్తలుడైన పౌలు ఈ క్రింది లేఖనములో వివరించుచున్నాడు.

*మీరు క్రీస్తు సంబంధులైతే ఈ పక్షమందు అబ్రాహాముయొక్క సంతానమై యుండి వాగ్దాన ప్రకారం వారసులైయున్నారు. గలతీ 3:29*

రెండవ వాస్తవమేమనగా, **ఇశ్రాయేలీయులందరు రక్షింపబడుదురు**. ఈ క్రింది లేఖనములో ఇది ప్రస్తావించబడినది, మరియు అబ్రాహాము యొక్క సంతానము మరియు సంఘము అనువాటిని గూర్చి పైన తేల్చిచెప్పిన దానిని బట్టి ఇది యదార్థమై యున్నది.

*వారు ప్రవేశించునపుడు విమోచకుడు సీయోనులోనుండి వచ్చి యాకోబులో నుండి భక్తిహీనతను తొలగించును నేను వారి పాపములను పరిహరించినపుడు నా వలన వారికి కలుగు నిబంధన ఇదియే అని వ్రాయబడినట్టు ఇశ్రాయేలు జనులందరును రక్షింపబడుదురు. రోమా. 11:26,27*

ఈ లేఖనములో యాకోబు, క్రీస్తు రక్తము ద్వారా కొనబడిన సంఘమును సూచించును (అపొ. కార్య. 20:28). రక్షణను గూర్చిన నిరీక్షణ గల యుక్తవయస్కులైన ప్రజలు కేవలము అబ్రాహాము సంతానమే లేక పై లేఖనములో ధ్వనించునట్లు యాకోబు సంతానమే. యాకోబు అబ్రాహాము యొక్క మనుమడు మరియు అబ్రాహాముతో దేవుడు చేసిన వాగ్దానములన్నియు అతని ద్వారా స్థిరపరచబడెను (ఆది. 35:9-13).

ఇశ్రాయేలీయులందరునూ రక్షింపబడుదురు. కానీ, దేవుడు ముందు ఎరిగిన తన ఇశ్రాయేలీయులలో ఒక భాగమగుటకు మనము వాగ్దాన కుమారులము కావలసి యున్నది. **వాగ్దాన సంబంధులైన కుమారులు** దేవుని వాగ్దానములను నేర్చుకొని వాటిని విశ్వాసము చేత అనుసరింప వలసిన వారైయున్నారు. దేవుడు తన క్రొత్త నిబంధనను అనుగ్రహించుచున్నాడు. మరియు క్రైస్తవులమైన మనమంతా నూతన జన్మ ప్రక్రియలో దానిని అంగీకరించియున్నాము. నిత్య రక్షణను పొందుటకు మనము "మరణము వరకు నమ్మకముగా" ఉండాలి (ప్రకటన 2:10).

అయితే, కొందరింకను నిలిచియున్నారు. చాలామంది అన్యజనులు చేర్చబడిరి. కానీ, ఇశ్రాయేలీయులవలె మనమును **మనయొక్క విశ్వాసము చేతనే నిలిచియుందుము**. విశ్వాసము లేకుండినపుడు, "వాగ్దాన సంబంధులైన కుమారులు" అను భావన కూడా లేకుండును విశ్వాసము తప్పిపోయినప్పుడు, "వాగ్దాన సంతానము" అను ఉద్దేశం కూడ తప్పిపోతుంది. (రోమా. 11:11-27) తప్పుగా వ్యాఖ్యానింపబడే లేఖనభాగం ఇక్కడ ఉంది చూడండి."ఇశ్రాయేలీ యులందరూ రక్షింపబడుదురు" కానీ, ప్రశ్న ఏమనగా - **ఇశ్రాయేలీయులెవరు?** ఈ సందర్భమున నుసరించి తీర్పు దినమందు విశ్వాసులని యేసు ఎవరిని కనుగొనునో వారే అబ్రాహాముయొక్క కుమారులు.

దేవునిరాజ్యముతో ఇశ్రాయేలీయులు కలిగియుండిన సంబంధమును వివరముగా వెదుకుచున్న మనము మనముందుంచుకొనవలసిన మూడవ వాస్తవ మేమనగా - యెరూషలేము, సీయోనుపురమైన యెరూషలేము దేవునికి ముఖ్యమే. అయితే, ఈ వాస్తవమును అర్థము చేసుకొనుటకు ఇశ్రాయేలీయులు మరియు యెరూషలేము యొక్క గుర్తింపునకు సంబంధించిన కొన్ని ప్రశ్నలకు జవాబు లివ్వవలసియున్నది. పౌలు గలతీయులకు చెప్పిన ఉపమాన ధ్యానములో మనము ఈ ప్రశ్నకు జవాబు కనుగొనగలము. అబ్రాహాము వెదకిన ఆ పట్టణమే ఇది, ఇది భూమి మీద కనుగొనబడదు. దయచేసి హెబ్రీ 11:9,10,16 చదవండి.

శరీరసంబంధమైన ఇశ్రాయేలీయుల సంగతి యేమి? ఇదే ప్రశ్న ఏ జాతివారిని గూర్చియైనను మనము అడుగగలము. ఎవరికోసమైనా ఏ జవాబో, ఇశ్రాయేలీయుల కొరకును అదే జవాబు. యేసుక్రీస్తు దేవుని కుమారుడని వారు అంగీకరింపవలసి యున్నది. యేసు తన శిష్యులకు అనుగ్రహించిన ఆయన పని అందరికొరకైయున్నది.

*మరియు మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును నమ్మని వానికి శిక్ష విధింపబడును. మార్కు 16:15,16*

ప్రప్రథమముగా సువార్తలను విను అవకాశము వారికీయబడెనను వాస్తవము తప్ప, నేడు భౌతికమైన ఇశ్రాయేలీయుల నిమిత్తమై ప్రత్యేకమైన కార్యక్రమమేదియు దేవుని వాక్యములో బయలుపరచబడలేదు. (రోమా 1:16). మొదటి శతాబ్దములో ఒక జనాంగముగా వారి పాత్రను వారు నెరవేర్చియుండిరి. మెస్సీయను అంగీకరించు వారిని గూర్చి పౌలు ఇట్లు వ్రాసెను.

*వారును తమ అవిశ్వాసములో నిలువక పోయిన యెడల అంటుకట్టబడుదురు దేవుడు వారిని మరల అంటుకట్టుటకు శక్తిగలవాడు. రోమా 11:23*

యేసు రాజుగానుండు దేవుని రాజ్యమును గూర్చిన తన సందేశములో బాప్తిస్మమిచ్చు యోహాను **భౌతికమైన ఇశ్రాయేలుకు** ఏ విధమైన ప్రాధాన్యతనిచ్చి యుండలేదు (మత్తయి 3:1-12). దేవుని రాజ్యము తమయొద్దనుండి తొలగింపబడుననియు, వారి ఇల్లు వారికి విడువబడు (desolate) ననియు, శరీరసంబంధులైన ఇశ్రాయేలీయులకు యేసు చాలా స్పష్టముగా చెప్పెను (మత్తయి 21:43; 23:38,39). యెరూషలేములో యూదులు దేవుని ఆరాధించియుండిన దేవాలయ విషయమై కూడా, యేసు ప్రత్యేక ఆసక్తిని కనుబరచియుండలేదు (మత్తయి 24:2). అపొస్తలులు ప్రచురించిన సందేశము కూడా శరీర సంబంధులైన ఇశ్రాయేలీయుల మీదగానీ, యెరూషలేము పట్టణము మీదగానీ, ప్రత్యేక ఆధారపడుటను (special dependence) చూపలేదు. (అపొ. కార్య. 13:16-41). తాను ప్రకటించిన సువార్త యెరూష లేము వారికిని ఆధిక్యత నిచ్చునట్లు తాను కోరలేదని పౌలు స్పష్టము చేసెను. (గలతీ 1:16,17).

సృష్టిలో తన ఉద్దేశ్యమును సాధించుటకు దేవుడు తన ఏర్పాటును ఇంకనూ అబ్రాహాము ద్వారా కొనసాగించుకొనుచున్నాడు కాబట్టి, **దేవుని ఇశ్రాయేలీయులే దేవుని రాజ్యపౌరులైయున్నారు.** అబ్రాహాము సంతానములో నుండి యేసు జన్మించెను. అనగా ఆయన దావీదు సంతానములో నుండి వచ్చెను (రోమా 1:13). రాజ్యమును స్థాపించుటకు యేసు తిరిగివచ్చుట లేదనియు, దేవుని రాజ్యముపై రాజుగా ఆయన యిప్పుడు ఏలుచున్నాడనియు ఇది వివేచనగల మానవు లందరికిని చెప్పును (2 సమూ. 7:16; లూకా 1:30-32; అపొ. కార్య. 2:29-36). **దేవుని నిత్య రాజ్యమును నేడు ఇశ్రాయేలీయులకు గానీ, యెరూషలేమునకు గానీ భౌతిక విధానములో ఎవరైనను సంబంధింపచేయుట ఎందుకు?** తన లక్ష్యములను సాధించుకొనుటకు దేవుడు, ఎట్లు వారితో ప్రయాసపడెనో మూడవ, నాల్గవ భాగముల యందు మనము చూచి యుంటిమి. భౌతికమైన ఇశ్రాయేలీయుల చేత భూమిమీద దేవుని రాజ్య మహిమ అనగారిపోయిన పూర్వదినములకు ఎవడు వెళ్ళును?

భూలోక జనాంగములన్నింటికొరకైన తన ఉద్దేశ్యములను తన చిత్తానుసారముగా దేవుడు సాధించుకొనగలడు (రోమా 9:11). యెరూషలేములో గానీ మరియొక చోటగానీ రాజ్యము చేయుటకు యేసు తిరిగివచ్చుట లేదు. తీర్పు నిమిత్తమై క్రీస్తునందు దేవుని సంఘమైన తన రాజ్యమును తీసుకొని వెళ్ళుటకు ఆయన తిరిగివచ్చుచున్నాడు (హెబ్రీ 9:27,28; మత్తయి 25:31-33; 1 థెస్స. 1:14). తండ్రియైన దేవుని యొద్దకు తిరిగి యేసు చేర్చు దేవుని రాజ్యము, తీర్పు తీర్చబడి, బహుమానం పొందిన తరువాత ఉన్న క్రీస్తు సంఘమే. ఇక మీదట అది ఎన్నటికిని సంఘముగా గుర్తింపబడదు కాని దేవుని రాజ్యముగా మాత్రమే గుర్తింపబడుతుంది. దయచేసి 1 కొరింథీ. 15:22-28; 2 కొరింథీ. 5:10; మత్తయి 13:40-41 చదవండి.

దేవుని రాజ్యమును గూర్చిన ఈ పాఠ్య క్రమములో చివరిభాగమైన ఆరవ భాగములో మన సొంత భౌతిక మరణము మరియు ఆమీదట సంభవించుటకు మనము ఎదురుచూడగల సంగతులను గూర్చియు మనము చదువుకొందము. "బైబిలు యుగాంత శాస్త్రము" అను దీనిని గూర్చి మనము ఆరవ భాగమును చర్చించునప్పుడు నేర్చుకొందము. అయితే, దానికి ముందుగా క్రైస్తవ యుగమును గూర్చి మనము చదువుకొందము. "క్రీస్తునందు అను పరిధిలోనున్న క్రీస్తు రాజ్యములోనికి బదిలీ అయిన మన మీద కుమ్మరింపబడిన ఆత్మసంబంధమైన ఆశీర్వాదములను బట్టి సాధ్యమైన ఆ పరిధిలో ఆశ్చర్యకరమైన వాతావరణమును గూర్చి మనము ఐదవ భాగములో అన్వేషించుదము (ఎఫెసీ 1:3; కొలొస్స. 1:13).

## చర్చకోసం ప్రశ్నలు

1. నేడు ఒక జనాంగముగా శరీర సంబంధులైన ఇశ్రాయేలీయుల విషయములో ఏమైన ప్రత్యేకత కలదా?
2. ఇశ్రాయేలు దేశములో ప్రస్తుతము నివసించుచున్న జనులు నజరేయుడైన యేసును మెస్సీయగ తిరస్కరించి, మోషే ధర్మశాస్త్రము మరియు ప్రవక్తల గ్రంథములను ముఖ్యమైన వాటిగా స్వీకరించిన యెడల ఈ సమయమందు వారేమిచేయుచుండవలసియుండెను?
3. భౌతిక ఇశ్రాయేలీయులను ఒక హీనదశలో చూపించు కొన్ని సంగతులను వరుసగా వ్రాయుము
4. ఇశ్రాయేలీయులు ఒక జాతిగా మరియొకమారు పనిచేయుదురను వాస్తవము నందు నిశితమైన కుతూహలమును కనుబరచువారైన, ఇశ్రాయేలుకాని మరియొక ప్రజావర్గమేది?
5. "శరీర సంబంధులైన ఇశ్రాయేలీయుల" స్థితిని గూర్చి ఆలోచించుటకు మనము మనస్సు నందుంచుకొనవలసిన మూడు వాస్తవములను వరుసగా వ్రాయుము.
6. ఇశ్రాయేలు మరియు యెరూషలేము నిమిత్తమైన పౌలు దృష్టాంతమును ఎట్లు ద్వంద్వ సిద్ధాంతమును స్థాపించును?
7. పౌలు దృష్టాంతములో హాగరు - శారాలు రెండు నిబంధనలను సూచించు చున్నారు. ఈ రెండు నిబంధనలు ఏవి?
8. నేడు "దేవుని ఇశ్రాయేలు" ఎవరు?
9. "వాగ్దాన సంబంధులైన కుమారులుగా" చేయునదేమి?

10. శరీరసంబంధులైన ఇశ్రాయేలీయుల కొరకైన దేవుని రుణ సంకల్పము నేడేమై యున్నది?
11. భౌతిక ఇశ్రాయేలు మరియు యెరూషలేములకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వని సువార్తికులు మరియు ఉపదేశకులను వరుసగా వ్రాయుము?
12. భౌతిక ఇశ్రాయేలీయులతో కొనసాగిన మానవ విశేషకమైన దేవునిరాజ్యము కంటె రాజ్యపౌరులుగా నేడు మనమెందుకు శ్రేష్టులము?
13. దేవుని రాజ్యమునకు సంబంధించి యొక జాతిగా భౌతిక ఇశ్రాయేలీయుల పాత్ర ఎట్లు నెరవేరినది?
14. శరీరసంబంధులైన ఇశ్రాయేలీయులు నేడు ఏ జనాంగము కంటెను ముఖ్యులు కారని యేసు దావీదు సంతానము అను వాస్తవము ఎట్లు నిరూపించెను?